

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శనివారం 18-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 19 రూ॥ 6.00


# నేటిధాత్రి

# 22వ వసంతపు తోరణం

## చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034



22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 18-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 19 రూ॥ 6.00




# వడ్ల బస్తాకు ఎన్ని తూట్లో?

## అధికారులు పెట్టే చిల్లులు చూడాలి?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## బస్తా నిండేది లేదు.. సివిల్ సప్లైకి రూపాయి ఆదాయం రాదు?

- ప్రభుత్వం అప్పులు చేసి కొనుగోలు చేయక తప్పదు?
- సివిల్ సప్లై అంటేనే ఆదాయం సున్న.. ఖర్చు మిన్న?
- రైతు బతికింది లేదు... అప్పుల నుంచి బైట పడింది లేదు?

**మిల్లర్లు..అధికారులు కోట్లకు తక్కువ లేరు!**

- వచ్చే లాభాలలో మిల్లర్లు, అధికారులు కలిసి వాటాలు!

**డీటీ నుంచి డిఎం దాకా కోట్లు సంపాదించుకుంటున్నారు?**

- చేతులకు వడ్లు అంటకుండా నోట్లు లెక్క బెట్టుకుంటున్నారు!
- మిల్లుల్లో అధికారులు పార్ట్‌నర్లు అవుతున్నారు?
- మిల్లర్లు, అధికారులు కలిసి పౌర సరఫరా శాఖను పాతర పెడుతున్నారు!


## రైతులకు మేలు చేయాల్సిన అధికారులు మిల్లర్లకు సపోర్ట్!

- నిజాయితీ మిల్లర్లకు చుక్కలు చూపిస్తున్నారు?
- అధికారులకు మిల్లుల్లో అనధికారిక వాటాలు?










## సివిల్ సప్లై అధికారుల మీద నిఘా లేదు?

- ఆ మిల్లులకే లెక్క లేకుండా వడ్లు?
- ఆరు గాలం కష్టపడినా రైతుకు పెద్దగా లాభం లేదు!
- అధికారులు,మిల్లర్లు కలిసి బోనస్ కూడా బొంచేస్తున్నారు!
- అధికారులు వడ్లలో మట్టి పెళ్లను కూడా వదలడం లేదు!
- పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే వడ్లను తెలంగాణ రైతుల పేర రాస్తున్నారు?
- తెలంగాణ లో పండే వడ్లకు, అధికారుల లెక్కలకు పొంతన కుదరడం లేదు!
- బోనస్ బుక్కేందుకు కూడా అధికారులు వెనుకాడడం లేదు!
- వాళ్లపై నియంత్రణ అసలే లేదు!
- అందుకే అధికారులు ఆడింది ఆట పాడింది పాట!
- సివిల్ సప్లై శాఖ అధికారుల సంపాదన మించి వున్న ఆస్తుల మీద నిఘా పెట్టాలి?
- ఏసీబీ అధికారులు ఇప్పటికైనా రంగంలోకి దిగాలి?
- సివిల్ సప్లై లో అడుగడుగునా జరిగే అవినీతిని అరికట్టాలి!
- మిల్లర్ల అక్రమ దందా మీద దృష్టి పెట్టాలి!
- అందుకు సహకరిస్తున్న అధికారుల భరతం పట్టాలి!
- ప్రభుత్వాదాయానికి గండి పడకుండా చూడాలి.

**హైదరాబాద్, నేటిధాత్రి:**

ఆ శాఖకు పేరు గొప్ప..ఊరు దిబ్బ సామెత సరిగ్గా సరిపోతుంది. అంతా సవ్యంగానే కనిపిస్తుంది. మొత్తం అస్తవ్యవస్తంగానే వుంటుంది. అసలు ఆ శాఖలో ఏం జరుగుతుందో ఎవరికీ అర్ధంకాదు. ఎవరూ అర్ధం చేసుకోలేరు. ఎంత ప్రయత్నం చేసినా అంతు చిక్కదు. ఐదేళ్లు మంత్రిగా పనిచేసిన నాయకులకు కూడా ఏది అంతు చిక్కదు. ఆ శాఖ మీద పట్టురాదు. ఆ శాఖ అంటే అంతే..ఎవరికీ అంతుపట్టదంతే..ఈ శాఖకు జీవిత కాలం కమీషనర్‌గా పనిచేసినా, ఆ శాఖను గాడిలో పెట్టలేదు. అంత క్లిష్టమైనది. సంక్లిష్టమైనది. అవినీతికిలో అన్ని శాఖలకన్నా ముందుంటుంది. కాని ఎక్కడా కంటికి కనిపించకుండా గుట్టుగా సాగుతుంది. అలాంటి శాఖలో వడ్ల బస్తా కొనుగోలు నుంచి మొదలు, అన్నీ తూట్లే..అంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. కాని ఎక్కడా ఎవరికీ కనిపించదు. ప్రభుత్వం గోడు కూడా ఎవరూ పట్టించుకోరు. నిజం చెప్పాలంటే పౌరసరఫరాల శాఖ అనేది ప్రభుత్వాలకు కామదేనువు లాంటిది. కల్ప వృక్షం లాంటిది. కాని అది ఎప్పుడూ ఒట్టిపోయే కనిపిస్తుంది. కారణం..అధికారులు...మిల్లర్లు. అందుకే అంతు చిక్కని రహాస్యాలన్నీ మధ్యలోనే మాయమైపోతాయి. ప్రభుత్వం ఖజాన నింపాల్సిన శాఖ, ఖజానా ఖాళీచేయిస్తుంది. రూపాయి ఆదాయం కనిపించకుండా చేస్తుంది. ఇంతటి చిత్రమైన శాఖ మరొకటి వుండదేమో! ప్రతి అడుగులోనూ అవినీతే. అక్రమమే. కాని ఎవరికీ కనిపించదు. ఎక్కడా అవినీతి జరుగుతున్నట్లు తెలియదు. అంతా సవ్యంగా సాగుతున్నట్లు మాత్రమే వుంటుంది. సహజంగా రెవిన్యూశాఖ, రిజిస్ట్రేషన్ శాఖల్లో అవినీతి గురించి మాట్లాడుతుంటారు. అక్కడ అవినీతి కనిపిస్తుంది. పైగా ప్రభుత్వానికి ఎంతో కొంత ఆదాయం సమకూరుతుంది. కాని ఇక్కడ అంతా అవినీతే నిండుతుంది. ప్రభుత్వాదాయానికి గండిపడుతుంది. అది కూడా పూడ్చలేనంత గండి తెచ్చిపెడుతుంది. అధికారులు ఆ శాఖకు పెట్టే చిల్లులు అన్నీ ఇన్నీ కావు. ఏకంగా పదుల సంఖ్యలో ఎక్కడికక్కడ అధికారులు, మిల్లర్లు కలసి దోచుకుంటారు. కోట్లు కూడబెట్టుకుంటారు. ప్రభుత్వానికి ఒక్క రూపాయి ఆదాయం చూపరు. పైగా ప్రభుత్వం నుంచే మళ్లీ, మళ్లీ డబ్బులు ఖర్చు చేయిస్తుంటారు. ఇలా ఏటా ప్రభుత్వం కొన్ని వేల కోట్లు ఖర్చు చేస్తోంది. ఆ సొమ్మును సివిల్ సప్లయ్‌శాఖతోపాటు, మిల్లర్లు పక్కదారి పట్టిస్తుంటారు. రైతులకు చెందాల్సిన సొమ్మును నొక్కేస్తుంటారు. ప్రభుత్వంతో అనవసరమైన ఖర్చులు చేయిస్తుంటారు. గోనె సంచులు ( గన్నీ బ్యాగులు) కొనుగోలు నుంచి మొదలు అన్నింట్లోనూ అవినీతే జరుగుతుంది. అవసరం లేకున్నా బ్యాగులను కొనుగోలు చేస్తుంటారు. పదే పదే రైతులు చేత బ్యాగులు లేవని అనిపిస్తారు. రైతులకు బ్యాగులు అందుబాటులో లేకుండాపోవడం సమస్యగా మార్చి, కొనుగోలు చేస్తారు. వడ్ల రవాణాలో కూడా అంచనాలకు మించి ఖర్చు చేస్తారు. రైతులకు రూపాయి చెల్లించకుండా మొత్తం మిల్లర్లు, అదికారులు కలిసి మింగేస్తారు. కాని ఇది ఎక్కడా కనిపించదు. కాని దాని వెనుక వందల కోట్ల అవినీతి జరగుతుంది. వడ్ల కేటాయింపుల్లో కూడా చెప్పలేనంత అవినీతి దాగి వుంటుంది. ఏ మిల్లుకు ఎంత వడ్లు పెడుతున్నారన్న సంగతి అదికారులకు తప్ప ఎవరికీ తెలియదు. రసీదుల్లో కనిపించే లెక్కలకు, వడ్ల కేటాయింపులకు పొంతనే వుండదు. ఐకేపి సెంటర్లలో తూకాల మోసాలు ఎవరికీ అర్ధం కావు. అదికారులు, మిల్లర్ల కనుసైగల్లోనే సాగుతుంటాయి. ఆఖరు వడ్ల కొనుగోలులో జరిగే అవినీతి ఎవరికీ కనిపించదు. ప్రభుత్వం దృష్టికిపోదు. అదికారులు ఎవరికీ సమాధానం చెప్పరు. పైగా ఎవరూ వాటిని అంచనా వేయలేరు. బఫర్ గోడౌన్లకు కేటాయింపులు, రేషన్ షాపులకు కేటాయింపులు ఎలా ఎక్కడ చూసినా తూట్లే కనిపిస్తాయి. ఆఖరుకు ఎఫ్‌ఆర్‌కే లోనే కాదు, రైతులకు చెల్లించే బోనస్‌లలో బోగస్ రసీదులు తయారు చేస్తారు. పొరుగు రాష్ట్రాల నుంచి రైతులు తెచ్చిన వడ్లను తెలంగాణ రైతుల పేరు మీద రాసి బోనస్‌లు కూడా అదికారులు, మిల్లర్లు పంచుకుంటున్నారని తెలుస్తోంది. ఇన్ని రకాల అవినీతి వ్యవహారాలు సాగుతున్నా ఆ శాఖ మీద అవినీతి నిరోధక శాఖ దృష్టిపెట్టదు. అక్కడ నేరుగా ఎవరి పిర్యాదులు పెద్దగా అందవు. అందుకే ఆ శాఖ మీద ఎవరికీ అనుమానం రాదు. కాని కొండంత అవినీతి జరుగుతోంది. ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడుతుంది. ఈ అవినీతి అధికారులు, మిల్లర్లు కలిసి పార్టునర్లుగా మరేంత దాకాచేరింది. మిల్లుల్లో కొంత మంది అదికారులు అనధికార పార్టునర్లుగా చెలామణి అవుతున్నారు. మిల్లు ఏర్పాటులో అధికారులది ఏ హస్తం వుండదు. కాని మిల్లుల్లో మాత్రం పార్టునర్ షిప్ సాగుతుంది. అదికారులు ఏ మిల్లుకు ఎన్ని వడ్లు కేటాయించాలో అనేదానికి ఎలాంటి దిశా నిర్ధేశం లేదు. నిబంధనలు అసలే లేవు. అందువల్ల అదికారులు తమకు నచ్చిన మిల్లులకు కావాల్సినంత వడ్లు కేటాయిస్తుంటారు. అంటే స్లీపింగ్ పార్టునర్లుగా వున్న మిల్లులకు శక్తికి మించి వడ్లు కేటాయిస్తుంటారు. వచ్చిన లాభంలో కూడా చెరి సంగం పంచుకుంటుంటారు. ఇలా తెలంగాణలోని అన్ని జిల్లాలోనూ ఇదే సాగుతోంది. తెలంగాణలోని అన్ని జిల్లాల్లోనూ ఎంతో మంది అదికారులు ఇలా మిల్లుల్లో పార్టునర్లుగా వ్యవహరిస్తున్నారు. ఇది ఆ మిల్లర్లకు, ఆ అదికారులకు తప్ప మూడో వ్యక్తికి తెలియకుండా జాగ్రత్త పడుతుంటారు. గత ఏడెనమిది సంవత్సరా కాలంగా సివిల్ సప్లై శాఖలో అదికారులకు పెద్దగా ట్రాన్స్‌ఫర్లు లేవు. ఒకటో, అరో తప్ప పదేళ్లుగా పాతుకుపోయిన అదికారులే అంతటా వున్నారు. వాళ్లు క్రమంగా మిల్లర్లతో కుమ్మక్కైపోతూ వస్తున్నారు. ఆఖరుకు మిల్లుల్లో స్లీపింగ్ పార్టునర్లు అవుతున్నారు. దాంతో స్వామి కార్యం, స్వకార్యం పూర్తి చేసుకుంటున్నారు. ఇటు జీతాలు, అటు లంచాలు, మిల్లుల నుంచి ఆదాయాలు సమకూర్చుకుంటున్నారు. డిటి స్దాయి నుంచి డిఎం స్దాయి వరకు వున్న అనేక మంది అదికారులు కోట్లకు పడగలెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం. రేవంత్‌రెడ్డి ఎంతో ఉదారతతో రైతుల సంక్షేమం కోసం బోనస్ ప్రకటించారు. అందిస్తున్నారు. అయితే అసలు బోనస్ కన్నా, కొసరు బోనస్‌లు ఎక్కువౌతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు గండిపడుతున్నాయి. తెలంగాణలో పండే పంటకు, ప్రభుత్వం కొనుగోలు చేసే పంట లెక్కలకు పొంతన వుండడం లేదు. పైగా బోనస్‌లలో కూడా అసలు లెక్క తేలడం లేదు. పొరగు రాష్ట్రాలనుంచి వచ్చే వడ్లకు కూడా బోనస్‌లు రాసి, అధికారులు, మిలర్లు పంచుకుంటున్నారు. తెలంగాణ రైతుల పేరు మీద వడ్లు కొనుగోలు చేస్తున్నారు. దాంతో ప్రభుత్వం అంచనాకు మించి, బోనస్ నిధులు విడుదల చేయాల్సి వస్తోంది. అందుకే ఈ అవినీతి బాగోతాలను బైట పెట్టాలంటే అవినీతి నిరోధక శాఖ రంగంలోకి దిగాల్సిన అవసరం వుంది. సివిల్ సప్లై శాఖ అదికారుల మీద నియంత్రణ ఎప్పుడూ లేదు. నిఘా అసలే లేదు. రైతులు పిర్యాధులు చేసే పరిస్దితి లేదు. మిల్లర్లు, అదికారుల కలిసి పోవడం వల్ల ఎవరితోనూ ఎవరికి ఇబ్బందులు రావడం లేదు. మిల్లర్లు అవతవకలు జరిగేలా అదికారులే ప్రోత్సహిస్తున్నప్పుడు సమస్యలు వచ్చే అవకాశం లేదు. ఉభయ కుశలోపరి అన్నట్లు మిల్లర్లు, అదికారులు కలిసి సాగుతున్నారు. అవినీతి బైటకు పొక్కకుండా చూసుకుంటున్నారు. కోట్లు వెనకేసుకుంటున్నారు. మిల్లర్లు తప్పు చేస్తే చర్యలు తీసుకోవాల్సిన కొంత మంది అదికారులు మిల్లర్లతో చేతులు కలిపారు. మిల్లర్ల సమస్యలు పరిష్కరించపోతే అదికారుల మీది తిరగబడేవారు. ఇప్పుడు అదికారులు, మిల్లర్ల మధ్య సమస్యలకు తావే లేదు. దాంతో సివిల్ సప్లైలో ఏది బైటకు పొక్కదు. మిల్లర్లంటే వ్యాపారులు. అదికారులకు జీతాలు తప్ప మరో మార్గం వుండదు. కాని సివిల్ సప్లై అదికారులకు ఎలా కోట్లకు పడగలెత్తుతున్నారు. అంటే ఇన్ని రకాల అవినీతికి అదికారులు నేరుగా పాల్పడుతున్నారు. ప్రభుత్వానికే తెలియకుండా సొమ్మును దిగమింగుతున్నారు. అందువల్ల ఆదాయానికి మించి ఆస్దులున్న సివిల్ సప్లై శాఖ అదికారుల మీద ఏసిబి దృష్టి సారించాలి. కోట్లు సంపాదిస్తున్న అధికారుల సొమ్మును జప్తు చేయాలి. సివిల్ సప్లైలో చిన్న చిన్న అదికారులు కూడా తిరుగుతున్న కార్లును చూస్తేనే అర్ధమౌతుంది. ఒక్కసారి ఆ శాఖ మీద దృష్టిపెడితే అవినీతి కొండలు, అనకొండలు, తిమింగళాలు బైటకొస్తాయి.



నిష్పక్షపాత వార్తల నిజరూపం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శనివారం 18-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 19 రూ॥ 6.00




# 30 లక్షల పైగా ధాన్యం సేకరణ చేపట్టండి



కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి


న్యూఢిల్లీ, నేటిధాత్రి:
2025-26 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పార్ బాయిల్డ్ ధ్యానం సేకరించాలని కేంద్రమంత్రికి సిఎం రేవంత్, మంతంరి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వివరించారు. ఈ ధాన్యం మొత్తం కొనుగోలు చేసి తెలంగాణ రైతాంగానికి అండగా నిలవాలని కోరారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులు, ఇతర అంశాలపై చర్చించారు. కేంద్ర మంత్రితో భేటీ అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..'దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో వరిధాన్యం ఉత్పత్తి జరుగుతోంది. ఈ రబీ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేయబోతున్నాం. వరి ధాన్యం రైతుల నుంచి కొనుగోలు చేసిన 48 గంటల్లోనే మద్దతు ధర డబ్బులు వారి ఖాతాల్లో వేస్తున్నాం. ఈ రబీ సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా తీసుకోవాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశాం. కేంద్రం నుంచి తెలంగాణకు రూ. 1,400 కోట్లు రావాల్సి ఉంది. పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆ నిధులను విడుదల చేయాలని కోరాం. కేంద్రం పోషకాహార పంపిణీ పథకాన్ని రద్దు చేసింది. ఇది సరైన విధానం కాదు' అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీబిజీగా సాగుతోంది. డీలిమిటేషన్‌పై హైబ్రిడ్ మోడల్‌కు మద్దతు కూడగట్టేందుకు ఆయన ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు దక్షిణాది రాష్ట్రాల వాదనను జాతీయస్థాయిలో వినిపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది ముఖ్యమంత్రులను రేవంత్ సమన్వయం చేస్తున్నారు. అదే సమయంలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, పథకాలపై చర్చిస్తున్నారు.

## వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

- 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం
- అనుకూలంగా 278..వ్యతిరేకంగా 211 ఓట్లు
- రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు
- ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి
- ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మొడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది. దీనిపై శుక్రవారం లోక్‌సభలో జరిగిన ఓటింగ్ పక్రియలో మొత్తం 528 మంది సభ్యులు పాల్గొన్నారు. బిల్లుకు అనుకూలంగా 298 మంది ఓటు వేయగా, వ్యతిరేకంగా 230 మంది ఓటేశారు. దీంతో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరమైన 326 ఓట్లను ఎన్డీఏ సాధించలేకపోయింది. దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా




స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు. ఓటింగ్ అనంతరం కిరణ్ రిజిజు ప్రకటన చేశారు. దీంతో సభను శనివారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓంబిర్ల ప్రకటించారు.

## కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణ

### బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు



హైదరాబాద్, నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్‌పై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణకు కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు అనీ. పరిచిత్ మెహ్రా ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఇంజినీర్లు, నిపుణులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. మూడు బ్యారేజీల మరమ్మతులకు సమన్వయ కమిటీ ఏర్పాటు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ రిపేర్ పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రుతుపవనాలకు ముందే జియో టెక్నికల్ పరిశీలనలు పూర్తి చేయాలని తెలంగాణ సర్కార్ సూచించింది. మే 30వ తేదీలోగా పరిశీలనలు పూర్తిచేయాలని డెడ్‌లైన్ విధించింది. రోజువారీ పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజూ సాయంత్రం 5 గంటలకు రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. సీడబ్ల్యూసీ ఎన్డీఎస్ఏ అనుమతులతో పనులు, డిజైనింగ్ పునరుద్ధరణ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించింది. రోజువారీ యాక్షన్ ప్లాన్‌తో పనులు చేపట్టాలని తెలంగాణ ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది.

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సీఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.




### 111GO లో అక్రమ వెంచర్

# 111లో అడ్డగోలు వెంచర్లుకు అధికారుల అండదండలు

చేవెళ్ల, నేటిధాత్రి:
111GO లో అక్రమ వెంచర్లు, నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం..నిబంధనలకు విరుద్ధంగా చేపడితే నోటీసులు ఇచ్చి సదరు నిర్మాణాలను నేలమట్టం చేస్తాం'..ఇది పంచాయతీ రాజ్ టౌన్‌ప్లానింగ్ అధికారులు చెప్పే మాట..కానీ క్షేత్రస్థాయిలో మాత్రం కాసులకు కక్కుర్తి పడుతూ అక్రమార్కులకు అధికారులు కొమ్ముకాస్తున్నారు. వెంచర్లు నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. ఫిర్యాదు చేసినా ఒత్తిడి తెచ్చినా కేవలం నోటీసులతో సరిపెడుతున్నారే తప్ప, ఆపై చర్యలకు వెళ్లడం లేదు. ఇదే సమయంలో సదరు షోకాజ్ అందుకున్న నిర్మాణదారుడు డబ్బులిస్తే చాలు కొందరు అధికారులు ఆ నిర్మాణం జోలికి వెళ్లడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అదేమని అడిగితే నోటీసులు ఇచ్చాము, తరువాత చర్యలు తీసుకుంటాం అని స్థానిక పంచాయతీ రాజ్ టౌన్ ప్లానింగ్ అధికారులు చెబుతున్నారు.

### అక్రమ నిర్మాణాలు ఇలా..

ఒక నిర్మాణం చేపట్టాలంటే ముందు ఆ స్థలం (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ ) నాలా కన్వెర్షన్ చేయాలి. ఆ తరువాతే వెంచర్ అయినా ప్లాట్ అయినా నిర్మాణం చెయ్యాలి.

కాని ఇక్కడ 111GO గ్రామాలలో పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ వెంచర్లు వెలుస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా 111GO పరిధిలోని మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ రెవెన్యూపరిధిలో సర్వే నెంబర 104, నజీబ్ నగర్ 73,74 లలో 8 ఎకరాల 36 గుంటల భూమిలో 111GO నిబందనలకు పాతరేసి అక్రమ వెంచర్ నిర్మాణం కొనసాగుతుంది. ఫామ్ ల్యాండ్ పేరుతో రోడ్ల నిర్మాణాలు చేస్తూ పక్కా వెంచర్ నిర్మిస్తున్నారు. ఈ అంశాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి, మండల పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినప్పటికి అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### కనకమామిడి పరిధిలో అక్రమాలకు సెక్రటరీ అండదండలు

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండల పరిధిలోని 111 +ూలోని కనకమామిడి గ్రామ రెవెన్యూ పరిధిలో గత కొన్ని నెలలుగా అక్రమ వెంచర్ పనులు కొనసాగుతున్నాయి. ఏప్రిల్ 9న అక్రమవెంచర్ కు సంబంధించి ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డిని వివరణ కోరగా నేను చూస్తానని చెప్పారు. 8 రోజులైన ఇప్పటికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కనీసం నోటీసులు ఇవ్వలేదు. గ్రామపరిధిలో వెలుస్తున్న అక్రమ వెంచర్స్, నిర్మాణాలకు సెక్రటరీ పూర్తి సహకారం ఉందని స్థానికంగా వినిపిస్తున్న ప్రధాన ఆరోపణ. జిల్లా ఉన్నతాధికారులు ఇలాంటి అక్రమ వెంచర్లు, నిర్మాణాలపై దృష్టిపెట్టాలని స్థానికులు ప్రజలు కోరుతున్నారు.వార్త నిమిత్తం కనకమామిడి పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి దేవేందర్ రెడ్డిని కలిసి వివరణ కోరగా..


- కనకమామిడిలోసర్వేనెంబర్ 104, నజీబ్ నగర్ 73,74
- విలేకరులకు నోటీసులు చూపించను
- ఎవ్వరికైనా చెప్పుకోండి అంటున్న కనకమామిడి పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి
- వెంచర్ నిర్వాహకులకు సహకరిస్తున్న పంచాయతీ సెక్రటరీ అంటూ గ్రామంలో ఆరోపణలు

### సెక్రటరీ వివరణ...

నోటీసులు ఇచ్చానని తెలిపారు. కాని పనులు యధావిధిగా కొనసాగుతున్నాయి మీరు ఇచ్చిన నోటీసు చూపించండి అని అడిగితే "నేను చూపించను, వెంచర్ చేసే వాళ్లనే అడగండి, వారేమన్నా నాకు చెప్పి వెంచర్ చేస్తారా చెప్పడం విడ్డురం.

నోటీసులు ఇచ్చానని తెలిపారు. కాని పనులు యధావిధిగా కొనసాగుతు న్నాయి, మీరు ఇచ్చిన నోటీసు చూపించండి అని అడిగితే "నేను చూపించను, వెంచర్ చేసే వాళ్లనే అడగండి, వారేమన్నా నాకు చెప్పి వెంచర్ చేస్తారా.

దేవేందర్ రెడ్డి
కనకమామిడి సెక్రటరీ



## మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం



- ఉత్తర దక్షిణ పేరుతో బిభజన సరికాదు
- ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు
- మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు
- డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి
- వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు
- లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు. మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్లు సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు. ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ బేధాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుందని అమిత్ షా పేర్కొన్నారు. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకించడం అంటే.. ఎస్సీ, ఎస్టీ సీట్ల పెంపును వ్యతిరేకించడమేనని అమిత్ షా అన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వ్‌డ్ సీట్ల సంఖ్య పెరగాలంటే పునర్విభజన అనివార్యమని స్పష్టం చేశారు. ప్రస్తుతం వివిధ లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో తీవ్రమైన వ్యత్యాసాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యబద్ధంగా అందరికీ సమాన ప్రాతినిధ్యం దక్కాలంటే పునర్విభజన అవసరమని అమిత్ షా నొక్కి చెప్పారు. వచ్చే సాధారణ ఎన్నికల

నాటికి మహిళా రిజర్వేషన్లు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా మోదీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తోందని అమిత్ షా ప్రకటించారు. సభలో ప్రస్తుతం 56 మంది మహిళా ఎంపీలు ఉండటం శుభపరిణామమని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్లకు విపక్షాలు వ్యతిరేకమనే విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తప్పుపట్టారు. వారిది మహిళా వ్యతిరేక మైండ్‌సెంట్ అన్నారు. డీలిమిటేషన్‌పై విపక్షాలు ప్రభుత్వాన్ని నమ్మాలని అన్నారు. రాజ్యాంగ సవరణ వల్ల దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం బలహీనమవుతుందనడంలో ఎంత మాత్రం నిజం లేదని అమిత్‌షా వివరించారు. బిల్లు ఆమోదం తర్వాత దక్షిణ భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే సభ్యులు, శాతం రెండూ పెరుగుతాయని వివరించారు. ప్రస్తుతం 543 మంది లోక్‌సభ సభ్యుల్లో దక్షిణాదిన 129 మంది ఎంపీలు ఉన్నారని, అది 195కు పెరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో దక్షిణాది ప్రాతినిధ్యం పెరగడం వల్ల బలమైన గొంతు వినిపించే అవకాశం ఉంటుందని వివరించారు.

# ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు విజేతలకు బహుమతులు



**నర్సంపేట, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) నర్సంపేట డిపో ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్ మోడల్ స్కూల్‌లో "రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్" అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అభిరామ్, యశ్విత విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాంతకుమారి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఆధ్వర్యంలో డిపో సూపర్‌వైజర్ గోవర్ధన్, బస్ పాస్ కోఆర్డినేటర్ రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అకాడెమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌కు శతశాతం ఫలితాలు ప్రతిభతో మెరిసిన పదో తరగతి విద్యార్థులు



**పాటన్‌చేరు, నేటిధాత్రి:** అకాడెమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ తన విద్యా నైపుణ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ, 2025--26 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి జదీూజు బోర్డు పరీక్షల్లో 100% ఫలితాలను సాధించింది. పరీక్షలకు హాజరైన 125 మంది విద్యార్థులలో 99 మంది డిస్టింక్షన్, అంతకంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం. ఇందులో 39 మంది విద్యార్థులు 90% పైగా, 69 మంది 75% పైగా మార్కులు సాధించగా, మిగిలిన 26 మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్ (60% పైగా)లో ఉత్తీర్ణులయ్యారు. 500లో 487 మార్కులతో కుమారి దీక్షిత మొదటి స్థానాన్ని సాధించగా, 485 మార్కులతో వి. కృష్ణ సుభద్ర, సి. నికీష సంయుక్తంగా ద్వితీయ స్థానంలో నిలిచారు. 484 మార్కులతో లెషాంత్. ఆర్ మూడవ స్థానాన్ని పొందారు. ముఖ్యంగా, టాప్ ర్యాంకుల విద్యార్థుల మధ్య స్వల్ప తేడాలు ఉండటం వారి ఉన్నత స్థాయి పోటీని ప్రతిబింబిస్తోంది. ఈ విజయానికి గాను పాఠశాల డైరెక్టర్లు శ్రీ సి.హెచ్. శ్రీనివాస రావు, శ్రీమతి ఆర్. శిరీష రెడ్డి యాజమాన్యం, సిబ్బంది మరియు విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రుల నిరంతర సహకారం, బోధనా సిబ్బంది అంకితభావం, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. లక్ష్మి నీలిమ సమర్థవంతమైన ప్రణాళిక ఈ విజయానికి ప్రధాన కారణాలని వారు పేర్కొన్నారు. టాప్ 10 విద్యార్థులతో పాటు మొత్తం 125 మంది విద్యార్థులను యాజమాన్యం అభినందించి, వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపింది. ఈ అద్భుత ఫలితాన్ని సాధ్యం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది.

# రాజకీయ దురుద్దేశంతో సెస్ స్వాధీనం

**▶▶పద్ధతి పాటించకుండా పోలీసు పహారాల మధ్య స్వాధీనపరుచుకోవడం అక్రమం. ▶▶30 వేల కోట్ల నష్టంలో ఉన్న ఎన్పీడీసీఎల్ లో లాభాల ' సెస్ 'ను ఎలా విలీనం చేస్తారు.. ▶▶తమ 39 మాసాల పాలనలో ఎక్కడ అవినీతి జరగలేదు.. ▶▶కృష్ణయ్య కమీషన్ అవినీతి లేదని క్లీన్ చీట్ రిపోర్ట్ ఇచ్చింది.. ▶▶సెస్ ను ప్రైవేటీకరణ కోసం ప్రభుత్వ కుట్రలు.**



**సిరిసిల్ల, నేటిధాత్రి:** వందలాదిమంది పోలీసు పహరాల మధ్య, పద్ధతులు పాటించకుండా " సెస్ " సంస్థ ను ఎన్పీడీసీఎల్ స్వాధీనం చేసుకోవడం అక్రమమని, లాభాల బాటలో ఉన్న ఈ సంస్థ ను 30 వేల కోట్ల నష్టం లో ఉన్న ఎన్పీడీసీఎల్ లో విలీనం చేయడం దారుణమని సిరిసిల్ల సహకారం విద్యుత్ సరఫరా సంస్థ (సెస్) చైర్మన్ చిక్కాల రామారావు ఆరోపించారు. శుక్రవారం సెస్ సంస్థలోని తన చాంబర్ లో డైరెక్టర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. సెస్ సంస్థను కుట్రపూరితంగా స్వాధీనం చేసుకున్న సంఘటనగా పేర్కొంటూ పరిస్థితులను వివరించారు. ఈనెల 1న పోలీసు బలగాలు స్థానిక పోలీసుల సహకారంతో సంస్థను చుట్టుముట్టి స్వాధీనం చేసుకున్నారని, దీనిపై తాము వివరణ కోరితే పైనుండి ఆదేశాలు ఉన్నాయని సీఎండి స్పష్టం చేశారన్నారు. అలాగే సంస్థలోని, సంస్థకు సంబంధించిన అన్నిచోట్ల సీసీ కెమెరాలు తొలగించారని తెలిపారు. మరునాడు రహస్యంగా 6,7 నెంబర్ల జీవోలను తీశారని, వాటిని తమకు ఇవ్వలేదని, తాము నెట్ లో డౌన్లోడ్ చేసుకున్నామన్నారు. 3.10 లక్షల మంది వినియోగదారులు, 3.51 లక్షల విద్యుత్ కనెక్షన్ల తో సాగుతున్న సంస్థను లేని అవినీతి బూచిని చూపుతూ కేవలం ఏడెనిమిది మంది ఫిర్యాదును ఆసరా చేసుకుని సంస్థను స్వాధీనం చేసుకోవడం సరైంది కాదన్నారు. ఎలాంటి పద్ధతులు పాటించలేదని, దీనివల్ల వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తూ మొత్తం స్వాధీనం చేసుకున్నట్టు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంగా తాము భావిస్తున్నట్టు చైర్మన్ వెల్లడించారు. ఏడాదికాలంగా కుట్రలు జరుగుతున్నాయని, ప్రభుత్వ పెద్దలు పరోక్షంగా హెచ్చరికలు కూడా చేశారన్నారు.

**▶▶కృష్ణయ్య కమిషన్ క్లీన్ చీట్ ఇచ్చింది.... ▶▶16 ఏళ్లు నివేదికను తొక్కి పెట్టారు...** సంస్థలో 2007 నుండి 2010 వరకు జరిగిన కార్యక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిందని పాలకవర్గం దుర్వినియోగం చేశారని ఆరోపణలపై 51 ఎంక్వయిరీ కూడా జరిగిందన్నారు. దీనిపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సెస్ పర్సన్ ఇన్చార్జిగా ఉన్న అరుణ్ కుమార్ 2012లో విచారణకు ఆదేశించగా, కృష్ణయ్య కమిషన్ విచారణ జరిపి 2013లో జెసికి నివేదిక సమర్పిస్తూ, పాలకవర్గం ఎలాంటి దుర్వినియోగానికి పాల్పడలేదని స్పష్టం చేసిందన్నారు. 2010 అక్టోబర్ 26 తర్వాత తాను పదవి నుంచి దిగిపోయానని తర్వాత అల్లాడి రమేష్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించగా కృష్ణయ్య రిపోర్టును 16 సంవత్సరాల పాటు దాచి పెట్టారన్నారు. ఈ విజిలెన్స్ రిపోర్టును ఎందుకు బహిర్గతం చేయలేదని చిక్కాల రామారావు ప్రశ్నించారు. కృష్ణయ్య రిపోర్టులో బైలా నిబంధనలు, ఎన్పీడీసీఎల్ గైడ్లెన్స్ ప్రకారం అవినీతి లేకుండా పారదర్శక పాలన సాగించినట్లు రిపోర్టు స్పష్టం చేసిందన్నారు. అయితే 3,08,97,306 రూపాయల వర్క్ ఆర్డర్లను సంస్థ పూర్తి చేయలేదని, దీనిపై 13 మంది ఉద్యోగులు బాధ్యులు అని చెప్పకుండా కేవలం పాలకవర్గంపై అభియోగాలు మోపుకుంటూ కుట్రపూరితంగా అవినీతి అంటూ సాకు చెబుతున్నారని ఆరోపించారు. సెస్ సభ్యుల రూ.7 కోట్ల వాటాధనం, రూ.400 కోట్ల ఆస్తులతో , కోట్ల విలువైన విద్యుత్తు లైన్లు, భవనాల తో కూడుకొని సెస్ సంస్థ ఉన్నదన్నారు. మూడు సంవత్సరాల రికార్డులు, విజిలెన్స్ రిపోర్టులు తీసుకెళ్లారని, ఎలాంటి రిపోర్టు తమకు సబ్మిట్ చేయలేదని, రాత్రికి రాత్రే ఎన్పీడీసీఎల్ ద్వారా ప్రభుత్వం రైతుల, నేతన్నల, సభ్యుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇది రాజకీయ దురుద్దేశం కాదా? ఎంతవరకు ఇది న్యాయమో ఆలోచించాలని రైతులను, వినియోగదారులను చైర్మన్ కోరారు. తమ సేవ ఘనమని భావించేలా ఎన్పీడీసీఎల్ అధికారులు 15 రోజుల పాటు అరచేతిలో బెల్లం చూపిస్తూ, సినిమా చూపిస్తున్నారని అన్నారు. సెస్ సరిహద్దుల చుట్టూ ఉన్న ప్రాంతాలలో ఎన్పీడీసీఎల్ సేవలు ఎంత అధ్వానంగా ఉన్నాయో, వినియోగదారులు ప్రజలు ఎంత దుర్భర స్థితులను ఎదుర్కొంటున్నారో గమనించాలని అన్నారు. లాభాల బాటలో ఉన్న సెస్ సంస్థను నష్టాలలో ఉన్న ఎన్పీడీసీఎల్ సంస్థలో విలీనం చేస్తే ఎలా అని ప్రశ్నించారు. కొద్దిరోజులుగా ప్రభుత్వ పెద్దలు తమను బెదిరిస్తూ వచ్చారని సంస్థను తొలగిస్తామని పేర్కొన్నారని, తమ పాలకవర్గంపై సీఎం కోపంగా ఉన్నారని బుకాయించారని అన్నారు. తమ మూడు ఏళ్ల మూడు నెలల పాలనలో ఎక్కడ అవినీతి జరగలేదన్నారు.

**▶▶సంస్థ నష్టాలలో లేదు, ప్రభుత్వమే సబ్సిడీ లు ఇవ్వకుండా బకాయిల భారం పెంచింది...** మరి సంస్థలో నష్టం ఎక్కడ ఉన్నదని ప్రశ్నిస్తూ ప్రభుత్వం తమకు ఇవ్వాల్సిన వ్యవసాయ సబ్సిడీలు నెల నెల ఇవ్వకుండా బకాయులు పెట్టడం వల్ల ఎన్పీడీసీఎల్ సర్ చార్జీలు వేస్తూ బకాయిల భారం పెంచిందన్నారు. రూ.680 కోట్లు మనం ఇవ్వాల్సి ఉండగా రూ. 787 కోట్లు సంస్థకు రావాల్సి ఉన్నదని ఇందులో నష్టం ఎక్కడ ఉన్నదని, ఇప్పటికే సంస్థను లాభాల బాటలో తీసుకువచ్చి శాశ్వత నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఉద్యోగులను పనిచేయమంటే పాలకవర్గంపై కోపం వ్యక్తం చేస్తారని, తమకు సబ్సిడీ బకాయిలు నెలకు రూ.3.50 రావాల్సి ఉండగా అవి సక్రమంగా చెల్లించకపోవడంతో 24 కోట్లకు ఎస్టీ బిల్లులో కలిపి తమకు బాకాయలు పంపుతారని తెలిపారు. రావలసిన బకాయిలపై ఈ.ఆర్.సి కి తాము నివేదించామని, దీనిపై రూ. 471 వ్యవసాయ కనెక్షన్ల సబ్సిడీలో 392 కోట్లు మంజూరు చేసి గత మార్చి 30న తమకు ఈ.ఆర్.సి ఇచ్చిందన్నారు. ఇందులో తమ తప్పులు ఎక్కడ ఉన్నాయన్నారు. 2008లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయంలో సెస్ సంస్థను విలీనం చేశారని, ఆ సమయంలో ఎమ్మెల్యే రాజేశ్వరరావు, మంత్రిగా ఉన్న జీవన్ రెడ్డితో కలిసి నివేదించగా సీఎం, చీఫ్ సెక్రటరీ తో మాట్లాడి లాభాల బాటలో ఉన్న సంస్థను ఎలా చేస్తారని పేర్కొంటూ విలీనం చర్యను తక్షణమే రద్దు చేశారని చైర్మన్ వెల్లడించారు. ప్రభుత్వ జోక్యం లేకుంటే సంస్థను బ్రహ్మాండంగా నడిపిస్తామని కేవలం 13 కోట్ల విద్యుత్ డిమాండ్ ను 22 కోట్లకు పెంచామని 18 కోట్లు రెవెన్యూ వసూలు చేస్తున్నామని వెల్లడించారు.

**▶▶న్యాయపోరాటమే ఏకైక మార్గం... ▶▶ఉద్యమానికి అన్ని పార్టీలు కలిసి రావాలి....** ప్రస్తుతం న్యాయపరంగా పోరాటం చేస్తామని ఇదే ఏకైక మార్గమని, రాజకీయంగా నిర్ణయాలు తమ బీఆర్ఎస్ పార్టీ చూసుకుంటుందని తెలిపారు. తమ పాలకవర్గంపై కోపం ఉంటే సెస్ సంస్థకు ఇష్టమైన వారితో కమిటీ వేసి లైసెన్స్ రెన్యూవల్ చేస్తూ యథావిధిగా కొనసాగించాలని, సెస్ ను కొనసాగిస్తామంటే తమ పాలకవర్గం మూకుమ్మడిగా రాజీనామాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతులు, నేతన్నలు, పరిశ్రమల అభివృద్ధి కోసం ఈ త్యాగం చేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 20 తర్వాత పోరాట పంథాపై నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సెస్ అందరి సంస్థ అని, అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలిసి రావాలని సంస్థను, కాపాడుకుందాం అని చిక్కాల కోరారు. 3.10 లక్షల మంది సభ్యులు, 400 కోట్ల ఆస్తులు ఉన్న సంస్థను విలీనం చేయడం సరికాదని తాము ఒప్పుకోబోమన్నారు. తమ సంస్థపై ఫిర్యాదులు చేసిన వారు చట్ట విరుద్ధంగా పనులు చేయించుకోవడానికి తమ వద్దకు వస్తే వాటిని తాము తిరస్కరించామని, ఆ కోపంతో తనపై తప్పుడు ఆరోపణలు తప్పుడు రిపోర్టులు ఇస్తున్నారని చైర్మన్ ఆరోపించారు.

**▶▶సెస్ ప్రైవేటీకరణ కోసమే ప్రభుత్వం కుట్ర....** సంస్థను సహకార సంఘం నుంచి తొలగించి నూరు శాతం ప్రవేటీకరణ చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదన్నారు ఎందుకోసం ఈ ఆర్ సి 17 సర్కిళ్ల లో సిరిసిల్ల సెస్ ను కలుపుకొని 18వ సర్కిల్ గా నిర్ణయిస్తూ ఇటీవల ఈఆర్సి నోటిఫికేషన్ జారీ చేస్తూ, నెలరోజుల గడువుతో ప్రజాభిప్రాయం కోరిందన్నారు. సంస్థ పూర్తి స్థాయిలో విలీనం కాకుండానే సంస్థ ఉద్యోగులను ఎలా బదిలీ చేస్తారని ప్రశ్నించారు. దేశంలో 60 ఏళ్ల పాటు పాలించిన పార్టీ వారు సెస్ పై అవినీతి అని మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సంస్థకు ఉత్తమ సేవలను గుర్తిస్తూ అనేక అవార్డులు వచ్చాయని, ఈ సంవత్సరం కూడా అవార్డు వస్తుందని తపనతో పాలన సాగించామని చైర్మన్ చిక్కాల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సంస్థ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భక్తులకు సౌకర్యంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలి

**▶▶జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య**



**మంచిర్యాల, నేటిధాత్రి:** గోదావరి పుష్కరాలు-2027 లో భాగంగా భక్తులకు సౌకర్యవంతంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పుష్కర్ ఘాట్ వద్ద భక్తులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించే దిశగా చేపడుతున్న పనులను తహసీల్దార్ మల్లికార్జున్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ,మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ,వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్ కుమార్,కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పుష్కర్ ఘాట్‌కు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యాలు విస్తరించాలని,వాహనాల రాకపోకలు సులభంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఘాట్ పరిసర ప్రాంతాలలో శుభ్రత,తాగునీరు, లైటింగ్,భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, దేవాలయ ప్రాంతాల్లో శుభ్రత, ఆలయ అభివృద్ధి,భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. అనంతరం అక్కేపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. నర్సరీ,ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు,ప్రాథమిక పాఠశాల,అంగన్‌వాడీ కేంద్రం, గోశాలలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా పర్యవేక్షించాలని,ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో పిల్లలకు సరైన వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.సి.,సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గెస్ట్ లెక్చరర్ భవ్యశ్రీ కి సన్మానం



**కోదాడ, నేటిధాత్రి:** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్ ) కోదాడ పాలిటెక్నిక్, టి జి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో గెస్ట్ లెక్చరర్ కి సన్మానం. శుక్రవారం నాడు ఆస్క్ కోచింగ్ సెంటర్ లో మ్యాథ్స్ గెస్ట్ లెక్చరర్ గా సీవీర్ ఇంజనీరింగ్ కాలేజ్, హైదరాబాద్ లో బిటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న మాతంగి భవ్య శ్రీ క్లాస్ తీసుకోవడం జరిగింది. భవ్య శ్రీ పిల్లలకు గణితం అర్థం అయ్యేటట్లు చెప్పడం వలన విద్యార్థులు చాలా ఆనంద వ్యక్తం చేశారు. అదేవిధంగా భవ్య శ్రీ మాట్లాడుతూ మరో రెండు రోజులు గణితం క్లాసులు తీసుకుంటానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆస్క్ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు భవ్యశ్రీ ని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం. బుచ్చారావు, ఆస్క్ ప్రధాన కార్యదర్శి మాతంగి.ప్రభాకర్ రావు, ఇన్ స్ట్రక్టర్ కనుకు. శ్రీకాంత్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్టీపీతో భవిష్యత్తులో ఇబ్బందులు

**▶▶అమీన్పూర్ లో ఎస్టీపీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి : అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగ రెడ్డి**



**పఠాన్‌చెరువు: నేటిధాత్రి:** అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని సర్వేనెంబర్ 993 లో ఏర్పాటు చేస్తున్న ఎస్టిపి వలన భవిష్యత్తులో ఈ ప్రాంత ప్రజలు నివసించే పరిస్థితి ఉండదని ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ఆలోచించి ఆ నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని అమీన్పూర్ డివిజన్, బీరంగూడ డివిజన్లలో నివసించే ప్రజలకు ఇబ్బంది కలిగేలా తీసుకున్న ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం వెంటనే నిలిపివేయాలని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి కోరారు. శుక్రవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివిధ కాలనీ వాసులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇసుక బాయ్ వాగు నుండి సుమారు 60 - 70 మీటర్ల ఎత్తులో ఉన్నటువంటి గుట్టల ప్రాంతంలో ఈ యొక్క ఎస్టీపిని ఏర్పాటు చేసి, మురుగు నీటిని శుద్ధి చేసి మళ్లీ తరలించడం ప్రక్రియను వెంటనే ఆపాలని దీనివలన ఈ యొక్క ప్రాంతంలో నివసించే ప్రజలకు భవిష్యత్తులో అనారోగ్యానికి గురై పరిస్థితి వస్తుందని, కావున ప్రభుత్వం ప్రజాప్రతినిధులు అధికారులు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని పనులను ఆపివేయాలని ఆయన కోరారు. డబల్ బెడ్ రూమ్ లు కట్టాలంటే అమీన్పూర్ కావాలి. డంప్ యార్డ్ కావాలంటే అమీన్పూర్ కావాలి ఎస్టిపి కావాలంటే అమీన్పూర్ కావాలి, ఇలా ఉన్న ప్రభుత్వ భూమిని మొత్తం మీరు ఉపయోగించుకుంటే భవిష్యత్తులో మా యొక్క అమీన్పూర్ ప్రజల పరిస్థితి ఏంటి అని ఆయన సూటిగా ప్రశ్నించారు. మీకు అంత ఆసక్తి ఉంటే రామచంద్రపురం, పటాన్చెరు ప్రాంతానికి తరలించుకోవాలని ఆయన కోరారు. దీనివలన ఈ ప్రాంతంలో ఉన్న కాలనీలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికే ఉన్నత అధికారులకు ప్రజా ప్రజలకు వినతిపత్రాలు సమర్పించిన పనులు అలాగే కొనసాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఎస్టిపి నిర్మాణం చేయాలనుకుంటే అమీన్పూర్ బయోడైవర్సిటీగా పేరు అందిన పెద్ద చెరువు పూర్తి మురికి కూపంగా మారిందని కావాలంటే ఆ చెరువును కాపాడాలని కోరారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఆలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని కోరారు. లేదంటే అమీన్పూర్ ప్రజల పక్షాన పోరాటానికి సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు.

# జైపూర్ మండలంలో గ్రామ పంచాయతీల యాప్ ఇన్స్పెక్షన్ నిర్వహణ



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలంలోని వేలల, పౌనూర్,శివ్వారం గ్రామ పంచాయతీలను యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా ఎంపీఓ శ్రీపతి బాబురావు సందర్శించి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు 15వ ఫైనాన్స్‌కు సంబంధించిన వ్యయాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తూ ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో తాగునీటి సదుపాయాలు సక్రమంగా అందుబాటులో ఉన్నాయా అనే అంశాన్ని పరిశీలించారు. వీధి దీపాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో తనిఖీ చేసి,పనిచేయని వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచి ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలియజేశారు. ఇందిరమ్మ గృహాలను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకోవాలని వివరించారు. అలాగే జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామ పంచాయతీలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పై సూచనలను గ్రామ పంచాయతీ సిబ్బంది కచ్చితంగా పాటించి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేలాల సర్పంచ్ డేగ స్వప్న నగేశ్, పౌనూర్ గ్రామ సర్పంచ్ వేముల సుధ, శివ్వారం గ్రామ సర్పంచ్ అంజన్ గౌడ్,పంచాయతీ కార్యదర్శులు సాగే రాకేష్,ఎం. బాస్కర్,జి.ప్రవీణ్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టేకుమట్ల గ్రామపంచాయతీ వద్ద చలివేంద్రం ఏర్పాటు




**సర్పంచ్ బల్ల వెంకటేష్**

**జైపూర్, నేటిధాత్రి:** వేసవి ఎండల తీవ్రతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో,ప్రజల దాహార్తిని తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు టేకుమట్ల గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ఘనంగా ఏర్పాటు చేయడం జరిగిందని సర్పంచ్ బల్ల వెంకటేష్ తెలిపారు. ప్రజలు,ప్రయాణికులు, స్థానిక గ్రామస్తులు చల్లని త్రాగునీరు పొందే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆదేశాలు,ప్రేరణతో,రాష్ట్ర పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ చైర్‌పర్సన్ దివ్య దేవరాజన్ మార్గదర్శకత్వంలో నిర్వహించబడిందని వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి శ్రావణి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొని ప్రజలకు చల్లని నీరు అందించారు. ప్రజలకు అవసరమైన ప్రతి సమయంలో సేవ చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ బల్ల వెంకటేష్ తెలిపారు. టేకుమట్ల గ్రామపంచాయతీ ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండి,గ్రామ అభివృద్ధి,ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# జమ్మికుంట కమలాపూర్ దావఖానాలకు డయాలసిస్ సెంటర్లు మంజూరు చేయించన

**పాలాభిషేకం చేసిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు**



**జమ్మికుంట, నేటిదాత్రి:** జమ్మికుంట ప్రభుత్వాసుపత్రిలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మికుంట కమలాపూర్ దావఖానలో డయాలసిస్ సెంటర్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వడితల ప్రణవ్ మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలో డయాలసిస్ కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజానరసింహ, జిల్లా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు , పొన్నం ప్రభాకర్, దుద్దిల్లశ్రీధర్ బాబు, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలకు కూడా ఉపయోగపడుతుందని అన్నారు వైద్య విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు ఆసుపత్రుల మౌలిక సదుపాయాల కోసం నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ ప్రధాన ఆస్పత్రులకు 15 లక్షల కేటాయించారని ఇప్పుడు ఆ సెంటర్లు మంజూరు చేయించారని వారికి హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ములుగురి సదయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి దుబ్బ మల్లన్న చైర్మన్ ముద్దమల్ల రవి , పొనగంటి మల్లయ్య, దేశనీ కోటి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చెందరాజు, శ్రీపతి నరేష్, దిడ్డి రాము, ఏ గీత అశోక్ పొనగంటి విష్ణు, యాట్ల అశోక్, మహిళా మండల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న ,పిడుగు భాగ్యలక్ష్మి ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సలీం ,పొనగంటి మధు ,బండి పవన్, నాగేంద్ర ,సలీం పాత ప్రసాద్ , దేశనీ శ్రీనివాస్, పాతకాల ప్రవీణ్, అశోక్ ,తదితరులు పాల్గొన్నారు



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం 2004-2026

# "నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్ళు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ
పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.
"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....

22th ANNIVERSARY 2004-2025
వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?

సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం



### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ౌ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ౌ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!

ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.



విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.


### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సిండ్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.



# సత్తువ పిండి

మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్లగ్లెసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్టీగా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి వాముజి,అవిసె గింజలు

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్‌ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.



## వైద్య ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

### హనుమకొండ జీఎంహెచ్ వద్ద నిరసన



హన్మకొండ, నేటిధాత్రి:
తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, నేడు హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి (జీఎంహెచ్) బ్రాంచ్ వద్ద ఉద్యోగులు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైద్య సిబ్బంది గళమెత్తారు.
ఈ నిరసనలో పాల్గొన్న యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పుల్ల కిషన్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి మా డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు.
రెండో వేతన సవరణ సంఘం (పిఆర్సి) నివేదికను తక్షణమే అమలు చేయాలి.
దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలి.
పాత పెన్షన్ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసానిచ్చే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.
ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఆసుపత్రి సిబ్బంది మరియు వైద్య ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు హెచ్చరించారు.

## రెండోరోజూ నల్లదుస్తులతో డిఎంకె సభ్యులు

### ఆదరాబాదరాగా చట్టాలను తేవడంపై కనిమొళి అభ్యంతరం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
మహిళా రిజర్వేషన్ అమలు, లోక్‌సభ సీట్ల పెంపు బిల్లులపై పార్లమెంటులో రెండోరోజు చర్చ ప్రారంభమైంది. ప్రతిపక్షాల నిరసనల నడుమ సభ సాగుతోంది. ప్రభుత్వ తీరుపై మరోసారి ప్రతిపక్షాలు మండిపడ్డాయి. సభలో చర్చ జరుగుతుండగా మహిళా రిజర్వేషన్‌పై గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారని ఆక్షేపించాయి. కేంద్ర ప్రభుత్వం తీరుపై డీఎమ్‌కే ఎంపీ కనిమొళి మండిపడ్డారు. డిఎంకె ఎంపిలు వరుసగా రెండోరోజూ నల్లదుస్తులతో సభకు హాజరయ్యారు. హోం మంత్రి అమిత్ షా పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని ఈ సందర్భంగా కనిమొళి అన్నారు. రోజుల వ్యవధిలో బిల్లులు ఆమోదింపచేసుకోవాలనే ప్రయత్నంలో రాజకీయ లెక్కలు కనిపిస్తున్నాయని అన్నారు. ఇది అసలైన సమాఖ్య స్ఫూర్తి కాదని అన్నారు. రాష్ట్రాల హక్కులను ఈ ప్రభుత్వం గుర్తించట్లేదని అన్నారు. ఢిల్లీ సార్ల కోసమే రాష్ట్రాలు ఉన్నట్టు కేంద్రం వ్యవహరిస్తోందని అన్నారు. కేంద్రం చర్యలపై మండిపడ్డారు. డీలిమిటేషన్‌కు మహిళా రిజర్వేషన్ బిల్లు బందీగా మారిందని అన్నారు. ఈ వ్యవహారాన్ని డీలిమిటేషన్‌తో లంకె పెట్టకూడదని అన్నారు. మహిళా బిల్లుకు అభ్యంతరం లేదని, కేవలం డీలిమిటేషన్ విషయంలోనే ఇంత తొందరెందుకని ప్రశ్నించారు. కావాలంటే ఉన్న సీట్లతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

## కీసరలో భారీ రియల్ ఎస్టేట్ మోసం బహిర్గతం

### నకిలీ డాక్యుమెంట్లతో ప్లాట్ విక్రయం, ముగ్గురు అరెస్ట్



మేడ్చల్, నేటిధాత్రి:
కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రాంపల్లి గ్రామం, దయానంద నగర్ ఆఫీసర్స్ కాలనీలో ఉన్న ప్లాట్ నెం. 235 (సర్వే నంబర్లు 263/పార్ట్ & 264, విస్తీర్ణం 200 చదరపు గజాలు) పై భారీ రియల్ ఎస్టేట్ మోసం కేసు నమోదు చేయబడింది.
ఈ ప్లాట్‌కు అసలు యజమాని గంగాధర వీరయ్య. ఆయన తన కుమార్తె లీలావతికి గిఫ్ట్ డీడ్ ద్వారా భూమిని బదిలీ చేశారు. అనంతరం వీరయ్య తన ఒరిజినల్ పత్రాలు పోగొట్టుకోవడంతో తుకారం గేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తరువాత లీలావతి 29.03.2022న శ్రీ గంగి మల్లేష్‌కు ఆ స్థలాన్ని విక్రయించారు. గంగి మల్లేష్ ఆ స్థలంపై కాంపౌండ్ వాల్ నిర్మించి తన ఆధీనంలో ఉంచుకున్నారు. అయితే, ఇటీవల ఆ ప్లాట్‌కు సంబంధించి బెదిరింపు కాల్స్ రావడంతో గంగి మల్లేష్ కీసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయబడింది. దర్యాప్తులో భాగంగా తక్కువ సమయంలో అధిక లాభాలు పొందాలనే ఉద్దేశంతో ప్రధాన నిందితుడు నాంపల్లి ప్రభాకర్ రెడ్డి (A1), గంగాధర వీరయ్యకు చెందిన ఒరిజినల్ పత్రాలు పొందిన తరువాత, తన సహచరులు గుడిబాటి రమేష్ రెడ్డి (A3), తుమ్మల మధుకర్ రెడ్డి (A4)లతో కలిసి కుట్ర పన్నినట్లు తెలిసింది. అసలు యజమాని గంగాధర వీరయ్య స్థానంలో నచ్చు రామస్వామి (A2) అనే వ్యక్తిని చూపిస్తూ, 2004లో నకిలీ రిజిస్ట్రేషన్ చేయించారు. అనంతరం ఆ నకిలీ పత్రాల ఆధారంగా పలువురికి భూమిని విక్రయించి డబ్బులు సంపాదించినట్లు పోలీసులు వెల్లడించారు.
ఈ కేసులోా1 నాంపల్లి ప్రభాకర్ రెడ్డి, A3 గుడిబాటి రమేష్ రెడ్డి, A4 తుమ్మల మధుకర్ రెడ్డి లను 17.04.2026న అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. మిగతా నిందితులు పరారీలో ఉండగా, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. కేసు పై మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

**ప్రజలకు పోలీసుల హెచ్చరిక:**
భూమి కొనుగోలు చేసే ముందు అసలు పత్రాలను పూర్తిగా పరిశీలించాలి
- పాత రిజిస్ట్రేషన్లు, యజమాని వివరాలు ధృవీకరించాలి
- డూప్లికేట్ లేదా అనుమానాస్పద పత్రాలపై అప్రమత్తంగా ఉండాలి
- అనుమానాస్పద లావాదేవీలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.



## సీకేఎం ప్రభుత్వ కళాశాలలో చేరండి : విద్యార్థులకు ప్రిన్సిపల్ పిలుపు

### "ఉత్తమ విద్య - ఖచ్చితమైన భవిష్యత్ కోసం సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలనే ఎంచుకోండి"






వరంగల్, నేటిధాత్రి.
డిగ్రీ అడ్మిషన్ల కోసం విద్యార్థులు తప్పనిసరిగా చందకాంతయ్య మెమోరియల్ (సీకేఎం) ప్రభుత్వ ఆర్ట్స్ ఢ సైన్స్ కళాశాలను ఎంపిక చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ధర్మారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆన్లైన్ దోస్త్ ద్వారా అడ్మిషన్లు జరుగుతున్నందున, మొదటి ప్రాధాన్యతగా సీకేఎం కళాశాలను ఎంపిక చేయాలని సూచించారు.
డిగ్రీ విద్యను ఉద్యోగాలతో అనుసంధానం చేస్తూ సీకేఎం ప్రభుత్వ కళాశాలలో ఈ ఏడాది నుండి ప్రత్యేకమైన ఇండస్ట్రీ ఫ్రెండ్లీ కోర్సులు ప్రారంభమయ్యాయి. ఈ కోర్సుల్లో విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే పరిశ్రమలతో అనుసంధానం కలిగి ఉండే విధంగా రూపొందించారు. ఫస్ట్ ఇయర్‌లో ఒక నెల, సెకండ్ ఇయర్‌లో రెండు నెలలు, ఫైనల్ ఇయర్ మొత్తం ఇండస్ట్రీలో శిక్షణ పొందే విధంగా పాఠ్య ప్రణాళిక రూపొందించబడింది.
దీంతో విద్యార్థులు చదువుతో పాటు అనుభవాన్ని కూడా సంపాదించి, కోర్సు పూర్తయ్యే సమయానికి ఉద్యోగానికి సిద్ధంగా మారే అవకాశముంది. అదనంగా, శిక్షణ సమయంలో స్టైపెండ్ కూడా పొందే అవకాశం ఉందని ప్రిన్సిపల్ తెలిపారు.
ప్రభుత్వం ఈ కొత్త కోర్సులను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు కట్టుబడి ఉందని, ఈ ఏడాది సుమారు 18,000 మంది విద్యార్థులను ఈ కోర్సుల్లో చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి కూడా ఈ కోర్సుల ప్రాముఖ్యతను ఇటీవల వివరించినట్లు చెప్పారు.
సీకేఎం కళాశాలలో 25కి పైగా కంప్యూటర్ ల్యాబ్స్, ఆధునిక కెమిస్ట్రీ ల్యాబ్స్, రీసెర్చ్ ఫెసిలిటీస్, జువాలజీ మ్యూజియం, బోటనీ ల్యాబ్స్ వంటి సదుపాయాలు ఉన్నాయి. అంతేకాకుండా డిగ్రీతో పాటు పీజీ కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయి. గతంలో యూనివర్సిటీ స్థాయిలో అనేక ర్యాంకులు సాధించిన ఘనత ఈ కళాశాలకు ఉంది.
విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం కోసం డ్రెస్ కోడ్, కమ్యూనికేషన్ స్కిల్స్, కార్పొరేట్ కల్చర్ వంటి అంశాలను కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యమని చెప్పారు.
అదేవిధంగా, ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడల్లో కూడా విద్యార్థులు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలకు కూడా ఎన్సీసీలో అవకాశాలు కల్పించడం ప్రత్యేకతగా పేర్కొన్నారు.
ఆరు దశాబ్దాలుగా వేలాది మంది విద్యార్థులకు ప్రగతి మార్గం చూపిన సీకేఎం కళాశాలలో చేరి, తమ భవిష్యత్తును బలపరుచుకోవాలని విద్యార్థులకు ప్రిన్సిపల్ పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి ,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్, డాక్టర్ విజయపాల్ రెడ్డి, దోస్త్ఢ అడ్మిషన్స్ కన్వీనర్ కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ అనిల్, శ్రీనివాస్, పాషా, స్రవంతి, హరిబాబు, మమత, జయంతి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

- కొత్తగా ఇండస్ట్రీ ఫ్రెండ్లీ డిగ్రీ ప్రోగ్రామ్స్ ప్రారంభం
- బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ఆధునిక ఉద్యోగావకాశాలు
- ప్రతి కోర్సులో 60 సీట్లు - దోస్త్ (DOST) ద్వారా మాత్రమే అడ్మిషన్
- ఫస్ట్ ఇయర్ 1 నెల, సెకండ్ ఇయర్ 2 నెలలు, ఫైనల్ ఇయర్ పూర్తి ఇండస్ట్రీ ట్రైనింగ్.
- చదువుతూనే స్టైపెండ్ ం అనుభవం ఉద్యోగావకాశం
- హెచ్ఆర్ ఆపరేషన్స్, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (MLT), డై , పౌల్ట్రీ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు.
- ఉచిత కోర్స్ మెటీరియల్ అడ్మిషన్‌తో పాటు అందుబాటులో.
- ఆధునిక ల్యాబ్స్, కంప్యూటర్ సదుపాయాలు, రీసెర్చ్ ఫెసిలిటీస్
- యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు సాధించిన గొప్ప చరిత్ర.
- ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్‌లో రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలు








# ప్రజలకు మరింత భారం కానున్న సీట్ల పెంపు !



**డెస్క్, నేటిధాత్రి:**
మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పుకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసనం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళాభివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. రాజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

## మరింత పెరిగిన బంగారం ధర



హైదరాబాద్, నేటిధాత్రి:
భారత్‌లో బంగారం ధరలు గత మూడు రోజులుగా ఎంతో కొంత పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ అనిశ్చితులు తగ్గుతాయన్న సంకేతాలతో పాటు అక్షయ తృతీయ సమీపిస్తున్న తరుణంలో పసిడికి డిమాండ్ అంతకంతకూ పెరుగుతోంది. గత మూడు రోజుల్లో పసిడి ధరలు సుమారు రూ.3 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,55,580గా ఉంది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,42,610గా ఉంది. వెండి ధర దాదాపుగా స్థిరంగానే ఉంది.
ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,74,900ల వద్ద కొనసాగుతోంది. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,56,670గా ఉంది. ముంబైలో రూ.1,55,580 వద్ద, న్యూఢిల్లీలో రూ.1,55,730 వద్ద కదలాడుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ఆర్నమెంటల్ పసిడి ధర చెన్నైలో రూ.1,43,610గా, ముంబైలో రూ.1,42,610గా, న్యూఢిల్లీలో రూ.1,42,760గా ఉంది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల్లో వెండి ధరలు రూ.2.69 లక్షల నుంచి రూ.2.74 లక్షల వరకూ ఉన్నాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ (31.10 గ్రాములు) 24 క్యారెట్ల పసిడి ధర 4,787 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 78 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999